15న దివ్యాంగుల మహాగర్జన

రాయదుర్గం: శేరిలింగంపల్లి దివ్యాంగుల సమైఖ్య సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగుల మహాగర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు మేకల అశోక్‌కుమార్ తెలిపారు. 15వ తేదీ సాయంత్రం 4 గంటలకు చందానగర్ మున్సిపల్ కళ్యాణ మంటపంలో పెన్షన్‌దారుల మహాగర్జన సభను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి దివ్యాంగులకు పెన్షన్ రూ.6వేలకు పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికుల పెన్షన్ రూ.4వేలకు కండరాల క్షీణత కలిగిన వారికి రూ.15వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

'మనూటా' అధ్యక్షురాలిగా డాక్టర్ షబానాకేసర్

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో 'మనూ' టీచర్స్ అసోసియేషన్ (మనూటా) నూతన అధ్యక్షురాలిగా డాక్టర్ షబానా కేసర్ ఎన్నికయ్యారు. అధ్యక్షురాలిగా ఆమె రెండోసారి ఎన్నిక కావడం విశేషం. బుధవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నికల చైర్మన్ ప్రొఫెసర్ ముష్తాక్ అహ్మద్ పటేల్ ప్రకటించారు. ఉపాధ్యక్షుడుగా డాక్టర్ సయ్యద్ సలావుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అశ్విని, కోశాధికారి చావాలా ముత్యాలరావు, జాయింట్ సెక్రెటరీ (ఆర్గనైజింగ్) డాక్టర్ సమద్ తాజే వడక్కల్, జాయింట్ సెక్రెటరీ(పబ్లిసిటీ) సయ్యద్ ముజాహిద్‌పాషా ఎన్నికైనట్లు వివరించారు. ఈ పాలక మండలి 2025-27 వరకు కొనసాగుతుంది. నూతన కార్యవర్గాన్ని 'మనూ' వీసీ ఐనుల్ హసన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్ అహ్మద్ అభినందించారు.

ఐటీ అడ్మిషన్ల గడువు తేదీ పొడిగింపు


రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో విశ్వేశ్వరయ్య పీహెచ్‌డీ పథకం కింద పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఫర్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ కోర్సు అడ్మిషన్ల గడువును పొడిగించినట్లు 'మనూ' స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ అబ్దుల్ వాహిద్ బుధవారం తెలిపారు. 'మనూ'లోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఈ కోర్సు నిర్వహించబడుతోందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించడానికి ఆగస్టు 21వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఆయన వివరించారు. మరిన్ని వివరాల కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



శేరిలింగంపల్లి: అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధి భెల్ ఎంఐజీ కాలనీలో సుమారు రూ.97 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ వి.సింధు ఆదర్శ్‌రెడ్డితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జి.మోహన్‌గౌడ్, నాగమణి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గణేశునికి గరిక అలంకారం



రాయదుర్గం: శ్రావణ మాస సంకష్టహర చవితిని పురస్కరించుకొని ఆలయంలో గణేషుడికి ప్రత్యేక పూజలు చేశారు. గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో బుధవారం ఉదయం అర్చన, పూజలు, అభిషేకాలు, అలంకారం చేశారు. 8 కిలోల బెల్లం ముద్దలు, గరికతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

వర్షపు నీటిలో కట్టమైసమ్మ ఆలయం



ఆలయం చుట్టూ మురుగునీరు

రాయదుర్గం: మల్కంచెరువు కట్టమైసమ్మ ఆలయం చుట్టూ వర్షపునీటితో కలిసి మురుగు నీరు చేరింది. అమ్మవారికి పూజ చేయడానికి మురుగునీటిలోంచే వెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆలయం చుట్టూ నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఎడతెరిపిలేని వర్షం.. ఇక్కట్లు

గచ్చిబౌలి/శేరిలింగంపల్లి: ఎడతెరిపిలేని వర్షంతో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మియాపూర్, చందానగర్, మాదాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్లలో పలుచోట్ల రోడ్లపై వర్షపునీరు చేరుతుండడంతో వాహనదారులు ఇక్కట్లుపడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. విద్యాసంస్థలు మధ్యాహ్నం వరకే పని చేశాయి. అత్యవసరమైతేనే ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలని అధికారులు సూచిస్తున్నారు.

అధికారులు 'అలర్ట్'...

గచ్చిబౌలి: భారీ వర్షాల ప్రకటన నేపథ్యంలో అధికారులు అలర్ట్ అయ్యారు. రోడ్లపైకి వచ్చి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు అధికారులు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించారు. బుధవారం ఉదయం రాయదుర్గం, మల్కంచెరువు, లిడ్‌క్యాప్, ఎఫ్‌డీడీఐ ముందున్న రోడ్డు, మియాపూర్ ఆల్విన్ కాలనీ, మాదాపూర్, నెక్టార్ గార్డెన్ ప్రాంతాలలో జీహెచ్‌ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమిష్టిగా పరిశీలించారు. ముఖ్యంగా ప్రధాన రోడ్లపై వరదనీరు నిలిచే ప్రాంతాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.



మియాపూర్ ఆల్విన్‌కాలనీలో కురుస్తున్న వర్షం



మాదాపూర్ నెక్టార్ గార్డెన్ వద్ద సైబరాబాద్ పోలీసులు



దోయన్స్ కాలనీలో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు



లింగంపల్లిలో..



రాయదుర్గం, మల్కంచెరువు ఏరియాల్లో.. సైబరాబాద్ ట్రాఫిక్, జీహెచ్‌ఎంసీ అధికారులు

ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి



మంజీరా డైమండ్‌హిల్స్ కాలనీలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్, నాయకులు

రాయదుర్గం: ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చూడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్ సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్రమోడీ పిలుపుపై దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని గచ్చిబౌలి డివిజన్‌లోని గోపన్‌పల్లి, మంజీరా డైమండ్‌హైట్స్ కాలనీలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు శివాసింగ్, నాయకులు వసంత్‌కుమార్ యాదవ్, దయాకర్, స్వామిగౌడ్, సురేందర్ ముదిరాజ్ ,శ్రీకాంత్‌రెడ్డి, బాలకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

బాలవిహార్ పార్కు అభివృద్ధి షురూ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని బాలవిహార్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్ బి.పుష్ప, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో పార్కును అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఓపెన్ జిమ్ పరికరాలను పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ సురేష్, నాయకులు నగేష్, పీటర్, సామ్రాట్, రవి, నాగభూషణం, హనుమంత్, మల్లేష్‌లు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ భాగ్యనగర్ ఫేజ్ 3 కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం బుధవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సహకారంతో ఓపెన్ జిమ్ మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

16 నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

రాయదుర్గం: గౌలిదొడ్డిలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను మూడు రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహిస్తారు. 16న ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, కంకణపూజ, అంకురార్పణ,యాగశాల ప్రవేశం, స్థాపిత మండప పూజ, 17వ తేదీన యాగశాల పూజలు, చండీ హోమం, పూర్ణాహుతి, రుద్ర హోమం, 18వ తేదీ ప్రాణ ప్రతిష్ఠ ,శాంతి హోమం, మహా పూర్ణాహుతి, మృగశిరా నక్షత్ర యుక్త తులా లగ్నమందు అమ్మవారి యంత్ర ప్రతిష్ఠ, నైవేద్యం, మహా హారతి, మంత్రపుష్పం, బ్రాహ్మణ సత్కారం కార్యక్రమాలను నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం 1 గంటకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఆల్విన్‌కాలనీ: పెండింగ్ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రహిల్స్ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నాయని కాలనీవాసులు కార్పొరేటర్‌కు వివరించారు. దీంతో ఆయన బుధవారం జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్, జలమండలి, హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీలో డ్రైనేజీ లైన్ తరచుగా పొంగి ఓవర్ ఫ్లో కావడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారన్నారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకట్‌నాయక్, రామారావు, నాగేందర్, కిషోర్, రమేష్, విఠల్, విజయ్, హైడ్రా సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మియాపూర్: జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ లింగం తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన సాగబాలి లక్ష్మీ నర్సింహులు(61).కూకట్‌పల్లి ఆల్విన్ క్వార్టర్స్‌లో కుటుంబంతో ఉంటున్నాడు. స్థానికంగా సెలూన్ షాప్ నిర్వహిస్తున్నాడు. మంగళవారం షాపు మూసి ఉండడంతో ఫోన్‌లో వచ్చిన ఆర్డర్లపై పలు ప్రాంతాలకు కటింగ్ చేసేందుకు వెళ్తుంటాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కటింగ్ చేసేందుకని నర్సింలు మియాపూర్ వైపు వచ్చాడు. బుధవారం తెల్లవారు జామున 4.30 గంటల సమయంలో రాఘవేంద్ర హోటల్ సమీపంలో వాహనం ఢీకొని గాయాలతో పడి ఉన్నాడు. స్థానికులు చూసి మియాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుమారుడు ఓబులేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

హుండీ డబ్బు చోరీ

చందానగర్: దేవాలయంలోని హుండీల్లోని డబ్బులు చోరీ జరిగిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో చోటు చేసుకుంది. ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపిన ప్రకారం వివరాలు... గోపన్‌పల్లి తండాలోని మీరమ్మ అమ్మవారు, సేవాలాల్ మహారాజ్ ఆలయంలో గోపన్‌పల్లి తండాకు చెందిన నేనావత్ రాజ్‌కుమార్ గత 4 సంవత్సరాల నుంచి పూజారిగా చేస్తున్నాడు. 12వ తేదీ సోమవారం రాత్రి 9.30 గంటలకు ఆలయంకు తాళం వేసి వెళ్ళిపోయాడు. బుధవారం తెల్లవారుజామున 5.00 గంటలకు ఆలయానికి రాగా తలుపులు తెరిచి ఉన్నాయి. రెండు హుండీలు తెరిచి ఉన్నాయి. సీసీ కెమెరాలను పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తి వచ్చినట్లు రికార్డు అయ్యింది. వెంటనే చందానగర్ పోలీసులకు సమాచారం అందించారు. హుండీలో రూ.80వేలు ఉన్నాయని పోలీసులకు వివరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

స్టాక్ మార్కెట్ పేరిట సైబర్ మోసం

రూ.39 లక్షల 50 వేలు పోగొట్టుకున్న వ్యాపారి

పటాన్‌చెరు టౌన్: నకిలీ స్టాక్ మార్కెట్ పేరిట వ్యాపారికి బురిడీ వేసి లక్షల్లో నగదు కాజేశారు సైబర్ కేటుగాళ్లు. పటాన్‌చెరు పోలీసుల కథనం ప్రకారం... ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్‌కి చెందిన ఆన్‌లైన్ సేవ వ్యాపారికి జూలై 16 వ తేదీన స్టాక్ మార్కెట్ కు సంబంధించిన మెసేజ్ వచ్చింది. దీంతో తన వివరాలను నమోదు చేశారు. అపరిచిత స్టాక్ మార్కెట్ నిర్వాహకులు ఐడిని క్రియేట్ చేసి ఇచ్చారు. అతను ఆన్‌లైన్‌లో నగదు ఇన్వెస్ట్ చేస్తూ వచ్చాడు .పెట్టిన పెట్టుబడి, లాభాలు చూపిస్తూ వచ్చారు. మొత్తం రూ.39 లక్షల 50 వేలు ఇన్వెస్ట్ చేశాడు. దీంతో బాధితుడు తాను పెట్టిన నగదుతో పాటు లాభాలు ఇవ్వాలని అడగగా అపరిచిత వ్యక్తి స్పందించలేదు. మోసపోయినట్లు గుర్తించి ముందుగా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసి బుధవారం పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'బియాండ్ బౌండరీస్' చిత్ర ప్రదర్శన





మాదాపూర్: మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్‌గ్యాలరీలో ఏర్పాటు చేసిన బియాండ్‌బౌండరీస్ చిత్రప్రదర్శనను బుధవారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులు వేసిన చిత్రాలు సందేశాత్మకంగా ఉన్నాయని కొనియాడారు. 53 మంది కళాకారులు వేసిన 60 చిత్రాలు, 14 స్కల్పచర్స్ ప్రదర్శనలో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శన ఈనెల 21వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాకారిణి అంజుపొద్దార్, ఎడిటర్ రత్నారావు శేఖర్, ఆర్ట్‌క్యూరేటర్ పార్వతీరెడ్డి, అలేఖ్యాహోమ్స్ ఎండి శ్రీనాథ్ కుద్ర, ఆర్ట్ క్యూరేటర్ మన్విందర్ దయార్ పాల్గొన్నారు.

22, 23 తేదీలలో స్పోర్ట్స్ ఎక్స్‌పో

హైటెక్స్‌లో ప్రారంభం.. బ్రోచర్ విడుదల



8వ ఎడిషన్ స్పోర్ట్స్ ఎక్స్‌పో బ్రోచర్‌ను విడుదల చేసిన హైటెక్స్ బిజినెస్ హెడ్ టీ.జి శ్రీకాంత్

మాదాపూర్: మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఆగస్టు 22,23 తేదీలలో నిర్వహించనున్న 8వ ఎడిషన్ స్పోర్ట్స్ ఎక్స్‌పోకు సంబంధించిన బ్రోచర్‌ను బుధవారం నిర్వాహకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైటెక్స్ బిజినెస్ హెడ్ టీ.జి శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడలు, ఫిట్‌నెస్, వెల్‌నెస్, న్యూట్రిషన్ రంగాల్లో దేశంలోని ప్రముఖ (బిజినెస్ టు కస్టమర్స్) ఎక్స్‌పోలో ప్రత్యేక పెవిలియన్‌ను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ ఎక్స్‌పోలో 60 మంది ఎగ్జిబిటర్లు పాల్గొంటున్నట్టు తెలిపారు. మొదటి రోజు ఉదయం 10గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు, రెండవ రోజు ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఉచిత ప్రవేశం ఉంటుందన్నారు. ఎన్‌ఎండీసీ హైదరాబాద్ మారథాన్ రేసులు హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ 5కె, 10కె పరుగులను నిర్వహిస్తుందని తెలిపారు. 5కె రన్ ఆగస్టు 23న హైటెక్స్ నుంచి ప్రారంభమై అదే చోట ముగుస్తుందన్నారు. 10కె రన్ ఆగస్టు 24న హైటెక్స్ నుంచి ప్రారంభమై గచ్చిబౌలి స్టేడియంలో ముగుస్తుందన్నారు. ఆగస్టు 22న బౌలింగ్ మెషీన్‌తో మహిళలు బ్యాటింగ్ చేయడం, స్కిల్ టాస్కులు ఉంటాయన్నారు. ఆగస్టు 23న నాలుగు జట్లు టీ5 టెన్నిస్ బాల్ నాకౌట్ మ్యాచ్‌లు ఆడతారన్నారు. దాదాపు 2500 మంది ఆటగాళ్ళు, యూట్యూబ్ సెలబ్రిటీలు పాల్గొంటారన్నారు. అనంతరం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ క్వీన్ మహిళల క్రికెట్‌లీగ్ సెలబ్రేషన్స్ మేకర్స్ ఫౌండర్ డాక్టర్ సౌరబ్ సురేఖ, జాన్, జీవన్ మిషన్ బిగ్ బాస్కెట్ రీజినల్ బిజినెస్ హెడ్ నరసింహారెడ్డి, కమ్యూనిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరంతరాయ విద్యుత్ పంపిణీకి నూతన సబ్‌స్టేషన్లు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సింఫని కాలనీలో రూ .6 కోట్ల 50 లక్షలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్‌స్టేషన్, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారంలో రూ.3 కోట్ల 50 లక్షలతో నిర్మించ తలపెట్టిన సబ్‌స్టేషన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలో నిరంతరాయ విద్యుత్‌తో పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సబ్‌స్టేషన్‌ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాల్లో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ట్రాన్స్‌కో డీఈ భాస్కర రావు, ఏడీ సంజయ్, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బిక్షపతి, కోడూరు భిక్షపతి, బండి శంకర్, రామచందర్, దుర్గారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ ప్రభాకర్

పటాన్‌చెరు టౌన్: మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై యువత, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని,ఎవరైనా మాదకద్రవ్యాలను రవాణా చేసినట్లు తెలిస్తే ఆ సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1908కి ఇవ్వాలని పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్ అన్నారు.'నషా ముక్తి భారత్ అభియాన్'ను పురస్కరించుకొని బుధవారం పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో కమిటీ, స్థానిక పోలీస్ విభాగం సంయుక్తంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రభాకర్ మాట్లాడుతూ...మాదకద్రవ్యాల నిరోధం ఒక సవాలుగా మారిందని, ఎక్కడైనా మాదకద్రవ్యాలు రవాణా, విక్రయాలు చేస్తే సమాచారం ఇవ్వాలన్నారు. పటాన్‌చెరు సీఐ వినాయక్ రెడ్డి మాట్లాడుతూ... మాదకద్రవ్యాలను అరికట్టాలంటే అందరి సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ శివ దీప్తి, డాక్టర్ సురేష్ ,ఎస్‌ఐలు శ్రీశైలం, హిమబిందు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పటాన్‌చెరు టౌన్: పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్‌కు చెందిన కంచర్ల శోభ, గుమ్మడిదల గ్రామానికి చెందిన మహేష్ యాదవ్‌లకు వైద్య చికిత్స నిమిత్తం ఏడు లక్షల యాభై వేల రూపాయలు ఎల్‌ఓసీలు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎల్‌ఓసీలు అందజేశారు.

వేప, తులసి మొక్కలు నాటాలి

మోతీనగర్: వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో తులసి, వేప మొక్కలు నాటాలని లయన్స్ క్లబ్ హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ అన్నెం కోటి రెడ్డి అన్నారు. బుధవారం మూసాపేట డివిజన్ అవంతినగర్ ఈస్ట్ కాలనీలో తులసి మొక్కలు నాటారు.

22న అమ్మవారి చీరల వేలం

ఆల్విన్‌కాలనీ: సుమిత్రనగర్‌లోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారి చీరలు బహిరంగ వేలం వేయనున్నట్లు ఈఓ కె. అంజయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE R.R. DISTRICT:: AT : L.B. NAGAR
EA No. 24 OF 2025
IN
E.P. No. 52 OF 2025
IN
OS No.88 OF 2002

Between:
M/s. Deepak Real Estate Enterprises LLP
...Petitioner/Assignee Decree Holder
AND
Siddamsetty Infra Projects Pvt. Ltd and others
...Respondents/Decree Holder/Judgment-Debtors

To,
Rock Hills Realty Pvt. Ltd., a company registered under the Companies Act, 1956, registered office at 35-5-109, Villa No.35, Whisper Valley, Raidurg, Serilingampally, Hyd-500 008, represented by its authorized signatory Venkata Naga Ganga Aditya Tirupati, S/o. Surya Prakash Rao, R/o. H.No.24-4-18, Flat No.210, Kidambi Residency, Agraharam, Guntur, Andhra Pradesh.
... Respondent No.15/Judgment Debtor No.14

Whereas, the Assignee Decree Holder has filed above EP No.52/2025 before the Hon'ble II Addl. District Judge, R.R. District at L.B. Nagar for execution of decree passed in Review Petition (C) No.1565/2022 in Civil Appeal No.5822/2022 dt.08.11.2024. This is to give you notice that you are to appear before the Hon'ble II Addl. District Judge, R.R. District at L.B. Nagar on 22.08.2025 at 10.30 AM, to show cause why execution should not be granted in favour of above Assignee Decree Holder.

Given under the hand and seal of this Court on this the 13th day of August, 2025.

(By order of the Court)
Sd/-MOHAN RAO, Advocate
RAO & CO.LAWYERS , office at: 3-6-442/A,St.No.5, Himayath Nagar, Hyderabad.

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE R.R. DISTRICT::AT : L.B. NAGAR
E.P. No. 52 OF 2025
IN
OS No.88 OF 2002

Between:
M/s. Deepak Real Estate Enterprises LLP & another
...Assignee Decree Holder/Decree Holder
AND
Debbad Vishweshwara Rao and others
... Judgment-Debtors

To,
Rock Hills Realty Pvt. Ltd., a company registered under the Companies Act, 1956, registered office at 35-5-109, Villa No.35, Whisper Valley, Raidurg, Serilingampally, Hyd-500 008, represented by its authorized signatory Venkata Naga Ganga Aditya Tirupati, S/o. Surya Prakash Rao, R/o. H.No.24-4-18, Flat No.210, Kidambi Residency, Agraharam, Guntur, Andhra Pradesh. **... Judgment Debtor No.14**

Whereas, the Assignee Decree Holder has filed above EP No.52/2025 before the Hon'ble II Addl. District Judge, R.R. District at L.B. Nagar for execution of decree passed in Review Petition (C) No.1565/2022 in Civil Appeal No.5822/2022 dt.08.11.2024. This is to give you notice that you are to appear before the Hon'ble II Addl. District Judge, R.R. District at L.B. Nagar on 22.08.2025 at 10.30 AM, to show cause why execution should not be granted in favour of above Assignee Decree Holder.

Given under the hand and seal of this Court on this the 13th day of August, 2025.

(By order of the Court)
Sd/-MOHAN RAO, Advocate
RAO & CO.LAWYERS , office at: 3-6-442/A,St.No.5, Himayath Nagar, Hyderabad.